క్లుప్తంగా

బాహ్యానందీశ్వరుడికి అభిషేకం

మదనపల్లె సిటీ: త్రయోదశి సందర్భంగా స్థానిక బెంగళూరు రోడ్డులోని శ్రీ యోగభోగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం బాహ్యానందీశ్వరుడికి అర్చకులు విశ్వేశ్వరప్రసాద్ విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ రమణ,సిబ్బంది పాల్గొన్నారు.

వాసుదేవరెడ్డికి మాజీ మంత్రి నివాళి



వాసుదేవరెడ్డి మృతదేహానికి నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పీలేరు : మండలంలోని దొడ్డిపల్లె పంచాయతీ పెద్దిరెడ్డిగారిపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కంభం వాసుదేవరెడ్డి మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వేలూరు సీఎంసీలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పుంగనూరు శాసనసభ్యులు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పీలేరు, రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి మంగళవారం పెద్దిరెడ్డిగారిపల్లెకు చేరుకున్నారు. వాసుదేవరెడ్డి మృతదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ సతీష్‌రెడ్డి, నాయకులు హరిప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్టాపులు మార్పు

మదనపల్లె సిటీ: మదనపల్లె ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో ఫ్లాట్‌ఫారమ్, పార్కింగ్ ప్రాంతాల్లో కాంక్రీట్ ఫ్లోరింగ్ పనులు కారణంగా బస్టాపులు మార్పు చేసినట్లు ఆర్టీసీ–2 డిపో మేనేజర్ అమరనాథ్ తెలిపారు. బస్సుల మూవ్‌మెంట్ నియంత్రిస్తూ దశలవారీగా బస్‌స్టేషన్ మొత్తం సీసీ ఫ్లోరింగ్ వేయడం జరుగుతుందన్నారు. కాంక్రీట్ పనులు కారణంగా సెక్టార్ల బస్సుల బస్టాపులు మార్పులు చేసినట్లు తెలిపారు.బస్‌స్టేషన్లో తూర్పు వైపునన తిరుపతి, పీలేరు, నిమ్మనపల్లె, రామసముద్రం, వాల్మీకిపురం, కలకడ ప్రాంతాల బస్సులు ఆగుతాయన్నారు పడమరవైపున బెంగుళూరు, కడప, కదిరి, అనంతపురం, తంబళ్లపల్లె, బి.కొత్తకోట, గుర్రంకొండ, రాయచోటి, గాలివీడు, చిత్తూరు.పలమనేరు బస్సులు ఆగుతాయన్నారు. బస్సుస్టేషన్‌లో చేపట్టిన మరమ్మత్తుల కారణంగా చేస్తున్న ప్రత్యామ్నాయ ఏర్పాట్లుకు ప్రయాణికులు సహకరించాలని కోరారు.

నేడు పంచాయతీ కార్మికుల సమ్మె

పెద్దతిప్పసముద్రం: సీఐటీయూ పిలుపు మేరకు దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం పంచాయతీ కార్మికులు సమ్మెలో పాల్గొంటారని పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర బాబు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని, కనీస వేతనాల పెంపు, సామాజిక భద్రత లాంటి 16 డిమాండ్ల పరిష్కారం కోసం కార్మికులు సమ్మె చేపడుతున్నామని ఆయన వెల్లడించారు.

సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

పీలేరురూరల్ : సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుదామని ఎక్సైజ్ సీఐ సి.హెచ్. సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం పీలేరు, కేవీపల్లె మండలాల్లో నవోదయం 2.0లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో 134 మంది పాత నేరస్తులను బైండోవర్ చేశామని, ఇప్పటి వరకు 76 కేసులు నమోదు చేసి 54 మందిని అరెస్ట్ చేసి 210 లీటర్ల నాటుసారా, 330 కేజీల బెల్లం, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. 16,150 లీటర్ల ఊట ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరిలో మార్పు రావాలన్నారు. సారా తయారీ, విక్రయం నేరమని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ చైతన్య, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛమైన ఓటరు జాబితా సిద్ధం చేయాలి

పీలేరురూరల్ : మండలంలో స్వచ్ఛమైన ఓటరు జాబితా సిద్ధం చేయాలని తహసీల్దార్ ఎం. శివ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీలేరు అసెంబ్లీ 163 నియోజకవర్గం బీఎల్‌వోలకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయస్సు నిండిన యువతీ యువకులు ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. చనిపోయిన వారి పేర్లు జాబితా నుంచి తొలగించాలన్నారు. కార్యక్రమంలో డీటీ ప్రసాద్, ఏఎస్‌వో రెడ్డెప్పనాయుడు, ఆర్‌ఐ వెంకటేష్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులకు టెండర్లు

మదనపల్లె: పట్టణంలో కొన్ని డివిజన్లలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ కోసం రూ.1.06 కోట్లతో టెండర్లు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ కే.ప్రమీల మంగళవారం తెలిపారు.

సంక్షేమానికి చిరునామా వైఎస్సార్

- ఘనంగా వైఎస్సార్ 76వ జయంతి వేడుకలు
- ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో రక్తదానం

మదనపల్లె రూరల్ : పేద, మధ్యతరగతి, బడుగు, బలహీనవర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మేలుచేసి సంక్షేమానికి చిరునామాగా మారిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్, ఏపీఎండీసీ మాజీ చైర్‌పర్సన్ షమీమ్ అస్లాం, మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి, వైఎస్సార్ సీపీ రాజంపేట పార్లమెంటరీ పరిశీలకులు ఎస్.అనీషారెడ్డి, జెడ్పీటీసీ ఉదయ్‌కుమార్ అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత వైఎస్సార్ 76వ జయంతి సందర్భంగా మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. మదనపల్లె మండలం తట్టివారిపల్లెలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్‌ఆర్‌ఐ దండుశేఖర్ రెడ్డి, తట్టిశ్రీనివాసులురెడ్డి, ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, ఎస్.ఏ.కరీముల్లా, లియాఖత్‌అలీ, పాల్‌బాలాజీ, వీఎస్.రెడ్డి, బండపల్లి వెంకటరమణ, పోతబోలునాగరాజ, వలసపల్లె నాగరాజరెడ్డి, వేమారెడ్డి, రఘునాథరెడ్డి, ఇర్ఫాన్, ఆవులమల్లికార్జున, సర్పంచ్‌లు ఈశ్వరయ్య, బోర్‌వెల్ మహేష్, కౌన్సిలర్లు డిష్‌రామకృష్ణారెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు, ఆర్.వి.శివారెడ్డి, ఎస్వీ.రమణ, రామిశెట్టిశివయ్య, ఈశ్వర్‌నాయక్, రహీం, చరణ్, ఎల్‌ఐసీ.సుధాకర్, కొత్తపల్లె మహేష్, అనిల్‌రెడ్డి, ఆర్టీపీ నూర్, మహేష్, ముజీబ్, మహిళా నాయకులు బీరంగిరేవతి, శారదారెడ్డి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

– మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్, వైఎస్సార్ సీపీ రాజంపేట పార్లమెంటరీ పరిశీలకులు ఎస్.అనీషారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హర్ష యువసేన ఆధ్వర్యంలో సుమారు 100 మందికి పైగా యువకులు రక్తదానం చేసి మహానేతపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నరిబాబాయ్, సర్పంచ్ శరత్‌రెడ్డి, అశోక్‌రాయ్, బాలాజీ, అంబులెన్స్ మహి, కౌశిక్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

– వైఎస్సార్ సీపీ స్టేట్ మైనారిటీ సెక్రటరీ ఎస్.ఏ.కరీముల్లా ఆధ్వర్యంలో 14వవార్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

– వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం జీ.వి.ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు విశ్రాంత ఉపాధ్యాయులు, వైఎస్సార్ సీపీ అభిమానులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

రామసముద్రం : మండల కేంద్రంలో మంగళవారం డాక్టర్.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. అలాగే చెంబకూరులో యూత్ నాయకుడు జీ.కే.చంద్ర ఆధ్వర్యంలో జయంతి నిర్వహించి, ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ కేశవరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గెవన్న, జిల్లా ఉపాధ్యక్షులు, జెడ్పీటీసీ సీహెచ్.రామచంద్రారెడ్డి, ఎంపీపీ కుసుమకుమారి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, యూత్ అధ్యక్షులు బాలాజీ, నాయకులు భాస్కర్‌గౌడ్, సదుంరవీంద్రనాథ్, దొడ్డిపల్లె ఆనంద, ఎల్‌ఐసీ శ్రీనివాసులు, రెడ్డివీరేగౌడు, సీహెచ్.ప్రకాష్, సుజ్ఞానమూర్తి, సుబ్బారెడ్డి, బుడ్డారెడ్డి, కృష్ణప్ప, విజయ్, కిట్టు, భాస్కర, శివ, శ్రావణ్, విజయ్‌రాజు, వేణు, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండెల్లో కొలువైన వైఎస్సార్

పీలేరు : అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పేదల గుండెల్లో కొలువైన నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పీఎల్‌ఆర్ అపార్ట్‌మెంట్‌లో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రి వద్ద పార్టీ యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు దావూద్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 24 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా నిత్యం ప్రజల సంక్షేమం కోసం పని చేశారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రారెడ్డి, మధుసూదన్ రెడ్డి, చక్రధర్, మహిత, ఆనంద్, ఉదయ్, షాకీర్, లోకనాథరెడ్డి, వి.పి. రమేష్‌రెడ్డి, భువనేశ్వర్‌రెడ్డి, మల్లికార్జున రెడ్డి, సురేంద్రరెడ్డి, షబ్బీర్, సునీల్‌కుమార్‌రెడ్డి, వినోద్ కుమార్, కాలనీ, లక్ష్మీ, సపూర, రాజలక్ష్మీ, రాజేశ్వరి, నాగరాజమ్మ, కుసుమశేఖర్‌రెడ్డి, సి.కె. వెంకటేష్, లోక, అశోక్‌నాయుడు, వెంకటప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మరుపురాని మహానేత వైఎస్సార్

కేవీపల్లె : దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన హయాంలో ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసి పేదల గుండెల్లో మరుపురాని మహానేతగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గర్నిమిట్టలో వైఎస్సార్ జయంతి ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. గర్నిమిట్ట పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, వైఎస్సార్ సీపీ యూత్ కన్వీనర్ గజ్జెల శీన్‌రెడ్డి, నాయకులు సి.కె. యర్రమరెడ్డి, వెంకటసిద్దులు, జయరామచంద్రయ్య, సతీష్‌రెడ్డి, యర్రమరెడ్డి, పి. ద్వారకనాథరెడ్డి, రెడ్డెప్ప, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, రాజశేఖర్‌రెడ్డి, నాగ, తారకనాథరెడ్డి, గౌస్, సోమశేఖర్‌రెడ్డి, మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ: మండలంలో మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం తరిగొండలో మహానేత విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అక్కడే కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ దివంగత మహానేత చేపట్టిన కార్యక్రమాలతో జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సప్రీన్‌ముక్తియార్, మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, ఎల్వీరమణ, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ రవినాయక్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్, మండల ఆర్బీకే మాజీ చైర్మన్ జయచంద్రారెడ్డి,మాజీ సింగిల్‌విండో చైర్మన్ శివారెడ్డి, సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జమీర్, ఎంపీటీసీ సరస్వతి, రెడ్డికుమార్, నీళ్లశ్రీనివాసులు, నాయకులు డాక్టర్ పురుషోత్తంరెడ్డి, గణేష్, కిరణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, అమరనాథరెడ్డి, సుందర, నరసింహారెడ్డి, బీవిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

ములకలచెరువు: మండల కేంద్రంలో మంగళవారం జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ కన్వీనర్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వైఎస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేసారు. సర్పంచ్‌లు మహమ్మద్‌బీ, రాంబాబు నాయుడు, వెంకట్రమణారెడ్డి, నాయకులు ఉమా మహేశ్వర్, రాజశేఖర్‌రెడ్డి, చాంద్‌బాషా, రవిశేఖర్‌రెడ్డి, బాబురెడ్డి, రాంరెడ్డి, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమండ్యంలో..

పెద్దమండ్యం: మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం వైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకొన్నారు. బస్టాండు కూడలిలో కేక్ కట్ చేసి, పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గుర్రం రమేష్, సర్పంచ్‌లు జింకా విశ్వనాథ, కంటి విశ్వనాథరెడ్డి, సుధాకర, ఎంపీటీసీ మంచూరి జయరాం, మండల కన్వీనర్ కన్నపు రెడ్డెప్పరెడ్డి, పార్టీ జిల్లా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ కోసూరి రామక్రిష్ణ, వాటర్‌షెడ్ కమిటీ చైర్మన్ గల్లా నరసింహులు, మాజీ సర్పంచ్ చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

మహానేత వైఎస్సార్ చిరస్మరణీయుడు

పెద్దతిప్పసముద్రం: సంక్షేమ పథకాలు అందించడంతో దేశ చరిత్రలోనే ప్రజల హృదయాల్లో గూడు కట్టుకుని చిరస్థాయిగా నిలచిన ఏకైక నాయకుడు డాక్టర్ వైఎస్సార్ చిరస్మరణీయుడని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్, పండ్లు పంచి పెట్టారు. మద్దయ్యగారిపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు, పులికల్లులో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల, గ్రామ స్థాయి నాయకులు మహమూద్, కొట్టి మల్లికార్జున, డ్రిప్ రమణ, కార్యం చంద్రశేఖర్, హరిప్రసాద్, సుబ్బిరెడ్డి, పూల గిరీష్, ఓబులేసు, సాదిక్, ఆనంద్‌రెడ్డి, వెంకటరెడ్డి, గిరీస్వామి, ఉత్తన్న, నాగరాజు, రాజశేఖర్, మెకానిక్ చంద్ర,రమణారెడ్డి, మహబూబ్‌బాషా, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో వైఎస్సార్ స్థానం పదిలం

కలికిరి(వాల్మీకిపురం): సంక్షేమ పథకాల ప్రదాతగా ప్రజల గుండెల్లో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సుస్థిర స్థానం సంపాదించుకున్నారని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. పేదలకు అన్నదాన కార్యక్రమాలు చేశారు. అలాగే చింతపర్తి గ్రామం పాతకోటపల్లి, చింతపర్తి కస్పాలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి, అక్కడ అన్నదానం కార్యక్రమాలు చేశారు. కార్యక్రమాలలో జెడ్పీటీసీ సభ్యుడు చింతల శివానందరెడ్డి, బీసీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు నీళ్ల భాస్కర్, పార్టీ పంచాయతీరాజ్ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బిడ్డల కేశవరెడ్డి, మండల కన్వీనర్ పులి శివకుమార్‌రెడ్డి, నాయకులు అబ్దుల్ కలీం, రాజాబాబు, గంగులమ్మ, రాయుడు, రఘు, ముబారక్, చికెన్ మస్తాన్, శ్యామ్‌సుందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

– కలికిరిలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మండల పార్టీ కన్వీనర్ రమేష్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూర్జహాన్, మండల ప్రత్యేక ఆహ్వానితులు రత్నశేఖర్ రెడ్డి, శివాజీ, అద్దవారిపల్లి సర్పంచ్ గంగయ్య, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్టీడి హరి, మధుసూదన్ రెడ్డి, ఎంఐ హనీఫ్, భాస్కర్‌రెడ్డి, రిజ్వానుల్లా, బాబురెడ్డి, మహేంద్రరెడ్డి, ద్వారకనాథరెడ్డి, వెంకటపతి, ధనుంజయ పాల్గొన్నారు.

మరపురాని మహానేత వైఎస్సార్

బి.కొత్తకోట: దివంగత సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు మరపురాని వ్యక్తని వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు ఉజ్జయిని సాంబశివ అన్నారు. బి.కొత్తకోట మండలంలో మంగళవారం దివంగత సీఎం వైఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు, గ్రామాల ప్రజలు వేడుకగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టారు. మండలంలోని కనికలతోపులో వైఎస్సార్ విగ్రహానికి పూజలు చేసి పూలమాలతో నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ ఖాదర్‌వలీ, సర్పంచులు భీమిగాని నాగిరెడ్డి, రుక్మిణి, పుష్పలత, ఎంపీటీసీ విమలమ్మ, చిదంబరరెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటి కన్వీనర్ రెడ్డిహరి, గ్రామస్తులు పాల్గొన్నారు. ఉలవలవారిపల్లెలో వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ రామచంద్ర పూలమాల వేసి నివాళులర్పించారు. శంకరాపురంలో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచు వెంకటరమణ, ఎంపీటీసీ యల్లప్ప, మాజీ సర్పంచు చింపిరి అమరనాథరెడ్డి, కంబాలపల్లె శంకర్‌రెడ్డి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచులు శివశంకర, వెంకటప్ప, ఆదిశేఖర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి డాక్టర్ వైఎస్సార్

కలకడ : పేదల పక్షపాతిగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిలిచిపోయారని కోన సర్పంచ్ జిల్లా రాజగోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ కమలాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌నాయుడు, నాయకులు కుమార్‌నాయుడు, షావత్‌అల్లీఖాన్, మోహన్‌రాజ, కెఎస్ మస్తాన్, బాబురెడ్డి, సద్దాం, శ్రీనివాసులు రెడ్డి, ద్వారకనాథరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, రెడ్డెప్పనాయుడు, హరినాథరెడ్డి, మాధవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శివారెడ్డి, రామాంజులు, కుమార్‌రెడ్డి, సర్పంచ్ రామచంద్ర, గుర్రప్ప, రవి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

మరపురాని మహానేత వైఎస్సార్

తంబళ్లపల్లె: సమాజంలో మరపురాని మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చౌడేశ్వర్ కొనియాడారు. మంగళవారం మహానేత వైఎస్సాఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.అనంతరం సీహెచ్‌సీలో రోగులకు పాలు ,పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. అనంతరం రాగిమానుసర్కిల్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. సుధాకర్‌రెడ్డి, వైఎస్ ఎంపిపి కరీమ్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు నారాయణరెడ్డి, పద్మనాభరెడ్డి, రామమూర్తి, చంద్రశేఖర్,భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

కురబలకోటలో..

కురబలకోట: వైఎస్సార్ సుపరిపాలన అందించి తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయారని నాయకులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, పోరెడ్డి విశ్వారెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి, నార్లపల్లె వాసుదేవరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, ఎంజి. భూదేవి, రెడ్డి కుమారి, ఎన్. రమాదేవి కొనియాడారు. మంగళవారం అంగళ్లు గ్రామం చిన్నతట్టివారిపల్లె వద్ద వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్వీఆర్, గోపి, సోమిరెడ్డి,ముద్ర దాము, ఈశ్వర్,ఫజరుల్లా, సుబ్బారెడ్డి, ఆర్సీ ఈశ్వర్‌రెడ్డి, ఎం. ప్రభాకరెడ్డి, మోహన్, బండపల్లె కృష్ణారెడ్డి, అర్జున్‌రెడ్డి, భాస్కర్, రాజశేఖర్,నాగార్జునరెడ్డి,రమేష్ రెడ్డి, వెంకటనరసు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో హర్ష యువసేన ఆధ్వర్యంలో రక్తదానశిబిరం



వాల్మీకిపురంలో అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల



గుర్రంకొండ: తరిగొండలో..



పీలేరు: రక్తదాన శిబిరంలో పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి



రామసముద్రంలో వైఎస్సార్ జయంతి వేడుకలు



కేవీపల్లె: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ములకలచెరువులో వైఎస్సార్ జయంతి



పెద్దమండ్యంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



పెద్దతిప్పసముద్రంలో వైఎస్సార్ జయంతి



బి.కొత్తకోట: కనికలతోపులో..



కలకడలో కేక్ కట్‌చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



తంబళ్లపల్లె: రోగులకు బ్రెడ్లు, పాలు పండ్లు పంపిణీ



అంగళ్లు వద్ద ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



నిమ్మనపల్లె: వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ ఉషారాణి నివాళి

మంజూరైన సబ్‌స్టేషన్ల పరిస్థితి ఏమిటీ?

కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

తంబళ్లపల్లె: గతంలో తంబళ్లపల్లె నియోజకవర్గానికి మంజూరైన సబ్‌స్టేషన్ల పరిస్థితి, నిధులు ఏమైనట్లో కూటమి ప్రభుత్వం వెల్లడించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి జయసింహారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో నియోజకవర్గంలోని రైతులు, గృహవిద్యుత్ వినియోగదారులు లోఓల్టేజి సమస్యతో ఎదురువుతున్న ఇబ్బందులను గుర్తించిన తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆ విషయాన్ని అప్పటి విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లి 13 సబ్ స్టేషన్‌లను మంజూరు చేయించారన్నారు.

అందులో ఒక్కో సబ్‌స్టేషన్‌కు 1.20 కోట్ల రూపాయల మేరకు ఆరు సబ్ స్టేషన్లకు నిధులు మంజూరు చేసి టెండర్లు ఖరారు చేశారన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి జయసింహారెడ్డి

ఎమ్మెల్యే వాటికి అప్పట్లో శంకుస్థాపన కూడా చేశారని గుర్తు చేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సబ్‌స్టేషన్ల గురించి పట్టించుకున్న పాపనపోలేదన్నారు. సబ్‌స్టేషన్ల పరిస్థితి ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర్,ఎంపీటీసీ మహేష్, పార్టీ నాయకులు సుధాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కరీమ్, శ్రీరాములు, కోటిరెడ్డి, శివారెడ్డి, కరీముల్లా, చలపతి, రామమూరి తదితరులు పాల్గొన్నారు.

దురలవాట్లతో జాగ్రత్త

– మదనపల్లె డీఎస్పీ మహేంద్ర

కురబలకోట: దురలవాట్లు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి.. అక్రమ మద్యం విక్రయాలు, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు వాడకం జీవితాన్నే ప్రమాదంలోకి నెడుతాయని మదనపల్లె డీఎస్పీ మహేంద్ర అన్నారు. మంగళవారం రాత్రి తెట్టులో ముదివేడు ఎస్‌ఐ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ మహిళలను వేధించడం వారి పట్ల అసభ్యంగా వ్యవహరించడం నేరమన్నారు. బడికిపోని పిల్లలను గుర్తించి బడిలో ఉండేలా చూడాలన్నారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల సమాచారం ఇవ్వాలన్నారు. మాజీ సర్పంచ్ కామకోటి ప్రసాద రావు, చిన్న రెడ్డెప్ప, కె. రాందేవ్, శ్రీహరి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ బాధ్యత టీచర్లదే

బి.కొత్తకోట: తల్లి పేరిట మొక్కలు నాటి వాటిని నాలుగేళ్ల పాటు సంరక్షించే బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎంపీడీఓ కృష్ణవేణి, ఎంఈవో ఆర్.రెడ్డిశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పీ బాలికల హైస్కూల్‌లో మండంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు.